క్లుప్తంగా

సూది దోమపై రైతులకు అవగాహన

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల గ్రామంలో మంగళవారం రైతులకు వరి పంటలో సూది దోమపై విద్యార్థులు అవగాహన కల్పించారు. ఒడిస్సా రాష్ట్రంలోని పర్లాఖిమూడిలోని సెంచూరియన్ యూనివర్సిటీ వ్యవసాయ శాఖ విద్యార్థులు జశ్వంత్, అఖిల్‌లు ఉలిమెల్లలోని పలువురు రైతులను కలిశారు. ఈ సందర్భంగా వారు వరి పంటను నాశనం చేసే కీటకాల్లో సూది దోమ ప్రమాదకరమని రైతులకు వివరించారు. వీటి నివారణకు కీటక నాశన మందులు వాడాలని సూచించారు.

కరోనాపట్ల జాగ్రత్తలు పాటించండి

పులివెందుల రూరల్ : దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయని.. పులివెందుల ప్రాంతంలో కూడా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సెల్వరాజ్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రికి కరోనా రోగులు వస్తే వారికి ఎలాంటి వైద్యం అందించాలనే దానిపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పులివెందుల ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు.

జూదరుల అరెస్ట్

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : మండలంలోని గంగులనారాయణపల్లె గ్రామ సరిసరాల్లో మంగళవారం జూదమాడుతున్న దేవగుడి రామాంజనేయులు, చౌడం తిరుపతయ్య మరో ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 8 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

వారం రోజుల్లో వేల్పుల చెరువుకు నీరు

వేముల : సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందించేందుకు వారం రోజుల్లో వేల్పుల చెరువుకు సాగునీటిని విడుదల చేస్తామని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వేల్పుల గ్రామానికి చెందిన పలువురు రైతులు అరటి, మిరప, వేరుశనగ తదితర పంటలు సాగులో ఉన్నాయని.. చెరువును సాగునీటితో నింపాలని మండల పరిశీలకులు రామలింగారెడ్డికి విన్నవించారు. ఈ విషయమై ఎంపీతో మాట్లాడగా ఆయన ఇరిగేషన్ ఎస్ఈ మల్లికార్జునతో ఫోన్‌లో మాట్లాడి వేల్పుల చెరువుకు లింగాల కుడికాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని ఆదేశించారు.

భూసార పరీక్షను చేయించుకోవాలి

చింతకొమ్మదిన్నె : ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షను చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు తెలిపారు. మంగళవారం ఊటుకూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో భూసార పరీక్ష, నేల ఆరోగ్య పరిస్థితిపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పొలాల్లో భూసార పరీక్షలు చేయడం ద్వారా పొల్లాలో సాగు ఖర్చు తగ్గించే అవకాశాలు ఉన్నాయన్నారు. భూసార పరీక్ష వారోత్సవాలను జిల్లాలో వారం రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అత్మ పీడీ విజయలక్ష్మీ, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాసచారి, భూసార పరీక్ష కేంద్రం ఏడీఏ లక్ష్మీదేవి, ఏడీఏలు పాల్గొన్నారు.

జగనన్న మహిళా మార్ట్ అభివృద్ధికి తోడ్పడండి

పులివెందుల రూరల్ : జగనన్న మహిళా మార్ట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని మెప్మా అధికారి గంగులయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జగనన్న మహిళా మార్ట్‌లో డ్వాక్రా సంఘాల మహిళలు, ఆర్పీలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెప్మా అధికారి గంగులయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి మహిళ ప్రభుత్వం అందించే నిధులతో ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు నిత్యావసర సరుకులను జగనన్న మహిళా మార్ట్‌లో కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు నాయుడు, నాగన్న, ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

పెండ్లిమర్రి : రైతులు పంటల సాగు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగుచేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర కన్సెల్టెంట్ సురేంద్రరెడ్డి, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణమరాజులు అన్నారు. మండలంలోని చెన్నంరాజుపల్లె గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి, యూనిట్ ఇంచార్జిలు, రైతులు పాల్గొన్నారు.

పాస్టర్లందరూ ఐక్యంగా ఉండాలి

ఎర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాస్టర్లుకు గౌరవ వేతనం ఇస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అందుకు పాస్టర్లందరు ఐక్యంగా ఉండాలని పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ వై.విడెవిడ్ అన్నారు. మంగళవారం స్థానికి పాస్టర్ సత్యపాల్ ప్రార్థన మందిరం ఏపీపీఎఫ్ యర్రగుంట్ల మండల కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, దైవజనులు పాల్గొన్నారు.

పేదల జీవన ప్రమాణాలు పెంచిన సీఎం జగనన్న

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవన ప్రమాణాలు పెంచిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వేంపల్లె మండలం ఇడుపులపాయ పంచాయతీ పరిధిలోని మారుతినగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్ధి పొందిన వారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువమంది పేదలు, మధ్య తరగతి ప్రజలు నివసిస్తున్నారని.. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకలను అందించామన్నారు. గడప గడపకు వెళ్లినప్పుడు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న జగనన్న గోరు ముద్ద బాగుందని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారని చిన్నారులు తెలపడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆ ప్రాంత ప్రజలు వివిధ సమస్యలను అయన దృష్టికి తీసుకురాగా.. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించమని తెలిపారు. అలాగే అర్హత ఉండి వారికి ఇంటి స్థలం రాకుంటే వెంటనే మంజూరు చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్‌లు చలపతి, శ్రీనివాసులు, మునేష్, జగన్నాథరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణతేజ, కొండ్య, అంజి, దర్బార్, హుస్సేన్ పీరా, చామ, ప్రసాద్, గోపి, శ్రావణ్, మల్లయ్య, అజీమ్, పుల్లయ్య, హరినాథ్, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, ఎంపీటీసీ గంగరత్నాలు, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఏపీడీ రఘునాథరెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్రమారెడ్డి, ఏఓ రాజేంద్రప్రసాద్, డీఈఈ శ్రీకాంత్, సీఐ గోవిందరెడ్డి, ఎస్ఐ రంగారావు, మండలస్థాయి అధికారులు, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి


పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి విశేషంగా కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే జయంతిని పురస్కరించుకుని పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, సుధా కొండారెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు మేకల ఆంజనేయులు అన్నారు. ముద్దనూరు రహదారిలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పులివెందుల టౌన్ : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావు పూలే అని సీపీఐ నాయకులు వెంకటరాం అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. పట్టణంలోని స్థానిక భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నేతృత్వంతో మంగళవారం నాలుగు రోడ్ల కూడలిలో పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఆర్టీపీపీలో పలు సంఘాల నేతలు పొంటేన్ వద్ద ఉన్న విగ్రహానికి నివాలర్పించారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

వేంపల్లె : ఇడుపులపాయలోని వైఎస్సార్ సమాధి వద్ద మంగళవారం ఎమ్మెల్సీ ఏసురత్నం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏసురత్నం నేడు(బుధవారం) ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఆయన వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడుతూ నాకు గతంలో డీఐజీగా అవకాశం ఇచ్చి ఇంతటివానిని చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి ఎమ్మెల్సీ చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాలకృష్ణ, సుధాకర్, రమేష్, శ్రీనివాసులు, పవన్, సుబ్బయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి

లింగాల : మండలంలోని అన్ని గ్రామాల్లో మంజూరైన ప్రభుత్వ పక్కాగృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల స్పెషలాఫీసర్ మల్లికార్జున తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో పక్కా గృహాల నిర్మాణంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా 1456 పక్కా గృహాలు మంజూరు కాగా.. అందులో 360 పూర్తయ్యాయని.. 209 ఆర్ఎల్ లెవెల్, 1489 ఆర్ఎల్ లెవెల్, 220 బీఎల్ లెవెల్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్ బిల్లుల వివరాలు, ఓటీఎస్ చెల్లించినా రిజిస్ట్రేషన్ పత్రాలు అందని వారి వివరాలు వెంటనే అందించాలని సూచించారు. పక్కాగృహాల నిర్మాణంలో ప్రతిభ కనబరిచిన 5 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సత్కరించారు.

మిషన్ వాత్సల్యను పారదర్శకంగా నిర్వహించండి

లింగాల : మిషన్ వాత్సల్య పథకం కింద స్పాన్సర్స్ కొరకు దరఖాస్తుల స్వీకరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మిషన్ వాత్సల్య ఎంపిక, దరఖాస్తుల స్వీకరణ విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లి దండ్రులు లేని పిల్లలను, తల్లి లేదా తండ్రి లేని పిల్లలను, విడాకులు పొందిన వారి పిల్లలను, తల్లి దండ్రులు కోవిడ్ కారణంగా మృతి చెందిన వారి పిల్లలను, 18 ఏళ్లలోపు వారిని ఎంపిక చేసి ఈ పథకంలో చేర్పించాలన్నారు. పిల్లల అవసరాల నిమిత్తం నెలకు రూ.4వేలు ప్రభుత్వ ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సరస్వతి, వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల రూరల్ : పట్టణంలోని న్యాక్ అకాడమిలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. మంగళవారం స్థానిక న్యాక్ బిల్డింగ్‌లో ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ కళాశాల ద్వారా డ్రోన్ పైలెట్, డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, వృత్తి విద్యా కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తారన్నారు. ఈ శిక్షణకు ఇంటర్, ఐటీఐ, డిప్లమో చదివిన అభ్యర్థులకు న్యాక్‌లో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 12వ తేదీలోపు హాజరు కావాలని.. ఈ శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9985142155, 9949246094 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పొట్టిశ్రీరాములు, వైఎస్సార్ విగ్రహాల ఏర్పాటుకు విన్నపం

కమలాపురం : స్థానిక గ్రామ చావడి వద్ద అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహాన్ని, అలాగే ఖాజీపేట రోడ్డు సీతాలమ్మ గుడి వద్ద మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇప్పించాలని పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అనుమతులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు సూచించారు. ఆర్అండ్‌బీ అధికారుల సూచన మేరకు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆర్యవైశ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


వీఎన్‌పల్లెలో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనిమెల గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే ఉత్తమమైన పరిపాలన అందించే ఏకైక రాష్ట్రం అంధ్ర రాష్ట్రమని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాపురెడ్డి, సర్పంచు నరేష్‌రెడ్డి, ఎంపీటీసీ రాఘవ యాదవ్, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి, గడ్డంవారి సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయభారతి, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాసుల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుద్దాం


పెద్దనపాడు గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దనపాడు గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 2014–19 కాలంలో ప్రజలకు టీడీపీ ఏం చేసిందో నాయకులు చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు టీడీపీ సానుభూతి పరులకే పథకాలు అందేవన్నారు. ప్రస్తుతం అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, సర్పంచ్ ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి సురేంద్రనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, ఎల్‌జీఆర్ మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్

చెన్నూరు : అధికారులు ప్రజలకు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ సురేష్‌యాదవ్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలన్నారు. జాతీయ రహదారి విస్తరణలో రోడ్డుకిరువైపులా ఇళ్లు, స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించినా ఇంతవరకు వాటిని పట్టించుకోలేదన్నారు. ఎస్‌హెచ్ అధికారి సాయి మాట్లాడుతూ నేషనల్ హైవే కొత్త రోడ్డుపైన ఇరువైపులా పనులు చేపట్టేందుకు రూ.12.51కోట్లు మంజూరైందని.. త్వరలోనే అక్కడ సర్వీస్ రోడ్డు, డ్రైనేజీ, బస్ షెల్టర్ నిర్మిస్తామన్నారు. అలాగే రోడ్డుకిరువైపులా నేషనల్ హైవేకి ఎంత స్థలం తీసుకున్నామో ఆ స్థలం వరకు హద్దులు ఏర్పాటు చేస్తామని, అక్కడ ఎవరైనా నిర్మాణాలు చేపడితే తొలగిస్తారన్నారు. దీనికి స్పందించిన ఎంపీపీ త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మండలంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఉప్పరపల్లె, శివాల్‌పల్లె గ్రామాల్లో చేతి పంపులు రిపేరులో ఉన్నాయని.. వాటిని బాగు చేయాలని సర్పంచ్‌లు ఎం.సుదర్శన్, నిరంజన్‌రెడ్డిలు ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు. ఓబులంపల్లె, నజీర్‌బేగ్‌పల్లె, రామనపల్లె, దౌలతాపురం రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఓబులంపల్లె సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రజా ప్రతినిధులు ఏ సమస్యలు తీసుకొచ్చారో.. మళ్లీ జరిగే సమావేశానికి పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులన్నీ ఆరు మాసాల్లో పూర్తికి కృషి

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : మున్సిపాలిటీకి మంజూరైన అభివృద్ధి పనులన్నీ ఆరు మాసాల్లో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మార్పురి మేరి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా సీనియర్ అసిస్టెంట్ రాము అజెండాలోని 13 అంశాలను చదివి వినిపించారు. అన్ని అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిలర్లంతా కలసి కట్టుగా మున్సిపాలిటీకి మంజూరైన అభివృద్ధి పనులన్నీ ఆరు మాసాల్లో పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే రూ.36కోట్లు వెచ్చించి నిర్మించిన డ్రైనేజ్ పనులు అక్కడక్కడ పెండింగ్ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముందుగా వాటిని పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 5వేల గృహాలకు ఉచితంగా మంచి నీటి కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించామని, ముందుగా ఆ పనులు గ్రౌండింగ్ చేయాలన్నారు. పైప్‌లైన్ పనులు పూర్తి అయితే రోడ్లు మరమ్మతులు, రోడ్ల విస్తరణ తదితర పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. రూ.8.75 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు.

బైపాస్‌కు మోక్షం

కమలాపురం పట్టణ శివారులో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఫస్ట్ ఫేస్‌లో ఫైనాన్స్ క్లియరెన్స్ వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికే సర్వే పూర్తి అయిందని, అయితే రైతులు కొంత మేరకు భూములు త్యాగం చేయాలన్నారు. ఏ రైతుకు ఎంత మేరకు భూమి పోతుందో చూసి నష్ట పరిహారం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తామన్నారు. పట్టణంలో ఒక ఆర్‌ఓబీ, బైపాస్‌లో మరో ఆర్‌ఓబీ నిర్మిస్తామన్నారు. టీడీపీ వాళ్లు ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు పడి కేవలం శంఖు స్థాపనకే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రంతో మాట్లాడి మొత్తం 31 ఆర్‌ఓబీలు కావాలని కోరారని, అయితే కేంద్రం 11 వాటిని మంజూరు చేసిందని, అందులో మొదటిది కమలాపురం ఆర్‌ఓబీ అని స్పష్టం చేశారు. కమలాపురం ఆర్‌ఓబీకి ఫైనాన్స్ క్లియరెన్స్ ఇవ్వాలని స్వయంగా సీఎం ఆదేశించారని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే ఈ నెల 13 నుంచి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ప్రారంభం అవుతుందని, మీ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నీ బాధితులతో ఫిర్యాదు చేయించాలని కౌన్సిలర్లకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

20వ వార్డు కౌన్సిలర్ రాజీనామా ఆమోదం

20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల తన అనారోగ్య కారణాల రీత్యా ఇచ్చిన రాజీనామాను కౌన్సిల్ సమావేశంలో చదివి వినిపించగా కౌన్సిల్ రాజీనామాను ఆమోదించారు.

ఊపందుకున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

పులివెందుల టౌన్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగుతోందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని నగరిగుట్ట, చిన్నరంగాపురం సచివాలయాల పరిధిలలో జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా ఏవైనా సంక్షేమ పథకాలు కావాల అని ప్రజల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్‌కు ప్రజల మొబైల్ నుంచి మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందని.. గత ప్రభుత్వంలో కంటే ఈ ప్రభుత్వం ఎక్కువ లబ్ధి పొందిన వారున్నారన్నారు. అదే చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ఉంటే రాష్ట్రం అథోగతి పాలయ్యేదని విమర్శించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు కోడిరమణ, పార్నపల్లె కిశోర్, డేనియల్, మల్లికార్జున, శివలక్ష్మి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, రవి, జశ్వంత్‌రెడ్డి, మహి, కోళ్ల భాస్కర్, గుడ్డు రమణ, పోస్ట్ బాలయ్య, డేనియల్ అరకట వేముల డేని, మస్తాన్, సంపత్, చిన్నరంగాపురం మల్లికార్జునరెడ్డి, కొండయ్య, శివ మెంబర్‌కొండయ్య, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని.. ప్రతి ఒక్కరూ సీఎం వైఎస్ జగన్ రుణం తీర్చుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని కనంపల్లె గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్–జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. చిన్నపిల్లల అమ్మబడి కార్యక్రమం నుంచి వృద్ధుల పింఛన్ల వరకు లబ్ధిదారులందరూ లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వారికి వివరించారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీని తెచ్చే బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డిష్ వెంకటరెడ్డి, అబ్బుగుట్ట భాస్కర్‌రెడ్డి, కనంపల్లె సర్పంచ్ రామాంజనేయులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు వేణు, మల్లేశ్వరరెడ్డి, ఓబుళరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వేములలో బ్రోచర్‌ను ప్రజలకు అందిస్తున్న లింగాల ఉషారాణి, తదితరులు

సింహాద్రిపురం : మండల పరిధిలోని గురిజాల, హిమకుంట్ల, చవ్వారిపల్లె, రావులకొలను, నంద్యాలంపల్లె తదితర గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులతోపాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి అందిస్తున్న సంక్షేమ పథకాల తీరును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ కిశోర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారకనాథరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.


పులివెందులలో స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వేంపల్లె : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు అన్నారు. మంగళవారం స్థానిక భరత్ నగర్ తదితర ప్రాంతాలలో మా నమ్మకం నువ్వే జగన్–జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వ పాలనపట్ల ఆరా తీస్తూ.. గత పాలకుల నిర్లక్ష్యంపై అవగాహన కల్పించారు. రాష్ట్ర డైరెక్టర్ మునీర్‌బాషా, మండల ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్, ఎంపీ టీసీలు,వార్డు సభ్యులు, కన్వీనర్లు పాల్గొన్నారు.


పులివెందుల : కనంపల్లెలో స్టిక్కర్‌ను ప్రదర్శిస్తున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, తదితరులు

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి తెలిపారు. వేల్పుల పంచాయతీ పరిధి బెస్తవారిపల్లె గ్రామంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. మాకు అన్ని పథకాలు అందుతున్నాయని ప్రజలు ఆమెకు వివరించారు. వచ్చే ఎన్నికలలో జగనే సీఎం కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. సర్పంచ్ నిర్మల, సొసైటీ అధ్యక్షుడు మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవిశంకర్‌రెడ్డి, దేవేంద్ర, వలంటీర్లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్న, మహిళలకు, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అవుతుందని హజ్ కమిటీ చైర్మన్ బి.గౌస్‌లాజం అన్నారు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డు ఇన్‌చార్జి బేపారి షామీర్ అలీతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. మంచి చేసిన జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి ఆదరించాలన్నారు.

ఎర్రగుంట్ల : కలమల్ల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. లబ్ధిదారుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జేడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వై ఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, ఉమమండలాధ్యక్షులు శ్రీను, ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని అనిమెల గ్రామంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ మరియు జేసీఎస్ కన్వీనర్ వీరప్రతాప్‌రెడ్డి, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి పాల్గొన్నారు.


అనిమెలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి